



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
నిజామాబాద్ కామారెడ్డి
శనివారం 18 జనవరి 2025 5 పేజీలు

### ఈ నెల 20 లోగా క్షేత్రస్థాయి

## పరిశీలన పూర్తి చేయాలి

**- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

**- బాల్కొండ, ముప్కాల్, ఆర్మూర్ మండలాల్లో ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియ తనిఖీ**

**సూర్యా నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా అధికారులు క్షేత్ర స్థాయిలో నిర్వహిస్తున్న ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం పరిశీలించారు. ముప్కాల్ మండలం నాగంపేట్, బాల్కొండ మండలం జలాల్పూర్, ఆర్మూర్ మండలం ఫత్తేపూర్ గ్రామాలలో సర్వే బృందాలు క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతున్న తీరును తనిఖీ చేశారు.



వివిధ సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం అర్హులను గుర్తించేందుకు అవలంభిస్తున్న విధానాలను, సర్వే బృందాలు ఇంటింటికి తిరుగుతూ సేకరిస్తున్న వివరాలను పరిశీలించారు. జలాల్పూర్ శివారులోని ఆయా సర్వే నంబర్లలో గల రైతులకు సంబంధించిన పట్టా భూములను, అసైన్డ్ స్థలాలను పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయి పరిశీలన సందర్భంగా సేకరించిన వివరాలను రిజిస్టర్లలో స్పష్టంగా నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. త్వరితగతిన ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని, తప్పిదాలకు తావు లేకుండా పూర్తి పారదర్శకంగా లబ్ధిదారుల జాబితా రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా

(మిగతా 2లో)

### సాగుకు యోగ్యంగా లేని

## భూములను గుర్తించి నివేదికలు సమర్పించాలి

**- సదశివనగర్ మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్**

**సూర్య, కామారెడ్డి బ్యూరో**



సాగుకు యోగ్యంగా లేని భూములను గుర్తించి నివేదికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం సదాశివ నగర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో అధికారులతో కొద్ది సేపు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల సర్వే, ఇందిరమ్మ ఇండ్ల సర్వేలపై చర్చించారు. 100 శాతం సర్వే చేయాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 955 లోని 19 గుంటల ఐదుగురు రైతులకు సంబంధించిన భూమిని కలెక్టర్ పరిశీలి ంచారు. ఇళ్ల మధ్యలో ఉన్న భూమి గతంలో గాని ప్రస్తుతం గాని సాగుకు యోగ్యంగా లేని భూమికి గతంలో రైతు భరోసా మంజూరు చేశారని అధికారులు తెలిపారు. ప్రస్తుతం వ్యవసాయానికి యోగ్యంగా లేదని అధికారులు ధ్రువపరిచారు. ప్రజాపాలనలో రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న కుటుంబం యొక్క వివరాలను సర్వే చేసిన తీరును కలెక్టర్ పరిశీలించారు. సర్వే పక్కాగా నిర్వహించాలని, అర్హత కలిగిన కుటుంబాలకు లబ్ధి కలిగేలా సర్వే చేపట్టాలని తెలిపారు. అనంతరం సదాశివ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఆసుపత్రిలో వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల పై ప్రజలకు నమ్మకం కలిగే విధంగా వైద్య చికిత్సలు అందించాలని (మిగతా 2లో)



### నగరంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు

## భూమిపూజ చేసిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నగరంలో అభివృద్ధి కార్యక్రమాలకు నగర ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ శుక్రవారం భూమి పూజ చేశారు. 35వ డివిజన్ శివాజీ విగ్రహం జైన్ మందిర్, 36వ డివిజన్ చత్రపతి హనుమాన్ మందిర్ వద్ద, 37వ డివిజన్ అంబేద్కర్ కాలనీ ఎస్సీ సంఘంలో, 43 వ డివిజన్ లో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

(మిగతా 2లో)



### సొంతింటి కల నిజం చేసేందుకు

## ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తుంది



**- బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరు సుదర్శన్ రెడ్డి**

**సూర్య, బోధన్**

రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు సొంతింటి కల నిజం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేస్తుందని బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరు సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నమూనా ఇంటి నిర్మాణాన్ని పనులకు శంకుస్థాపన చేశారు. విడతల వారీగా పేదలందరికీ నియోజకవర్గంలో ఇళ్లను ఇస్తామన్నారు. ప్రాధాన్యత క్రమంలో లబ్ధిదారుల ఎంపిక (మిగతా 2లో)

### దృష్టి సారించకపోతే

## ఫలితాలు తారుమారు

**- స్థానిక సమరానికి సిద్ధమవుతున్న వేళ... కార్యకర్తల్లో అసంతృప్తి..**

**- ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లకుండా పార్టీ పతనానికి కారణం అవుతున్న ఆ ఇద్దరు**

**- నేటి కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే దృష్టి సారించకపోతే ఫలితాలు తారుమారే**



**సూర్య - నవీపేట్**

స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా సన్నద్ధమవుతూ నేడు నిర్వహిస్తున్న కార్యకర్తల సమావేశనికి స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి హాజరవుతున్నారు. ఎన్నికలకు ప్రభుత్వం సిద్ధమవుతున్న వేళ ఆశావహులు గ్రామాల్లో తిరుగుతూ అందర్నీ పలకరిస్తు వార్డు సభ్యులు, సర్పంచులు, ఎంపీటీసీలుగా గెలుపే లక్ష్యంగా పనిచేస్తున్నారు. ఇలాంటి పరిస్థితులలో మండలంలో ఒకరిద్దరి పెత్తనం వల్ల అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు పూర్తి అసంతృప్తితో ఉన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో ముందున్న ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మండలంలో ఉన్నటు వంటి పరిస్థితుల గురించి తెలుసు కోకుండా ఆ ఒకరిద్దరు చెప్పింది నమ్ముతూ



(మిగతా 2లో)

# ఈ నెల 20 లోగా క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేయాలి

**(మొదటి పేజి తరువాయి)**

కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఫీల్డ్ వెరిఫికేషన్ కొనసాగుతోందని తెలిపారు. ముఖ్యంగా రైతు భరోసా పథకం ద్వారా అర్హులైన ప్రతి రైతుకు లబ్ధి చేకూర్చేందుకు వీలుగా సాగుకు యోగ్యమైన భూములను సర్వే నెంబర్ల వారీగా క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా నిర్ధారించడం జరుగుతోందన్నారు. అదేవిధంగా ఆహార భద్రతా కార్డులను అర్హత కలిగిన కుటుంబాలకు అందించేందుకు వీలుగా ప్రభుత్వ మార్గదర్శ కాలకు అనుగుణంగా అధికార బృందాలు క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతు న్నాయని తెలిపారు. ఈ నెల 20వ తేదీ నాటికి ఆయా పథకాల కింద అర్హులైన వారి జాబితాలను రూపొందించి, 21 నుండి 24వ తేదీ వరకు ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మండల స్పెషల్ ఆఫీసర్ల పర్యవేక్షణలో నిర్వహించనున్న గ్రామ సభలలో వాటిని ప్రవేశపెట్టి చదివి వినిపించడం జరుగుతుందన్నారు. గ్రామ సభ ఆమోదం మేరకు లబ్ధిదారుల వివరాలను సంబంధిత పోర్టల్ లో నమోదు చేస్తామన్నారు. ఈ నెల 26 వ తేదీన ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలుకు శ్రీకారం చుట్టి లబ్ధిదారులకు ప్రయోజనం చేకూర్చనుందని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, ఆయా మండలాల స్పెషల్ ఆఫీసర్లు స్రవంతి, రసూల్ బీ, బాల్కొండ ఎంపిడిఓ విజయభాస్కర్ రెడ్డి, తహసీల్దార్ శ్రీధర్ తదితరులు ఉన్నారు.

# దృష్టి సారించకపోతే ఫలితాలు తారుమారు

**(మొదటి పేజి తరువాయి)**

పార్టీ అధికారంలో లేనప్పుడు పది సంవత్సరాలు పార్టీలోనే ఉంటూ ఎమ్మెల్యే ఎలక్షన్ లో కష్టపడి పనిచేసిన కార్యకర్తలను దూరం పెడుతున్నారని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బిజెపి పార్టీ మండలంలో బలంగా ఉండడం అధికార పార్టీకి ప్రతికూలంగా మారింది. పార్టీ నాయకులతో విడివిడిగా మాట్లాడి సమస్యలను తెలుసుకొని పరిష్కరించి అసంతృప్తిని తొలగించాలని కోరుతున్నారు.ఇలాంటి ప్రతికూల పరిస్థితులలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉన్న అభ్యర్థులకే అవకాశాలు కల్పిస్తూ ప్రజలతో సంబంధాలు ఉండి ప్రజల కొరకు పనిచేసే వారిని స్థానిక సంస్థల ఎన్నికలలో అవకాశాలు కలిపిస్తే ఫలితాలు అనుకూలంగా ఉంటాయని కార్యకర్తలు అనుకుంటున్నారు.

**స్థానిక ఎన్నికలపై బీజేపీ దృష్టి..**

మండలంలో బిజెపి నాయకులు స్థానిక ఎన్నికలపై దృష్టి సారించారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. తన ఎన్నిక కోసం సహకరించిన కార్యకర్తల గెలిపే లక్ష్యంగా పనిచేస్తున్నారని చర్చ సాగుతుంది. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో మూడు సర్పంచ్, మూడు ఎంపీటీసీ స్థానాలను గెలుచుకొనగా ఈసారి బిజెపి పార్టీ గెలుపే ధ్యేయంగా ముందుకు సాగుతూ మెజార్టీ స్థానాలను గెలుచుకొని ఎంపీపీ, జడ్పిటిసి స్థానాలను కైవసం చేసుకోవడానికి సిద్ధంగా ఉంది.

**మండలంలో ఓటర్ల సంఖ్య..46,575లి**

మండలంలో 288 వార్డులు, 32 సర్పంచులు, 16 ఎంపీటీసీలు, ఒక జెడ్పిటిసి స్థానాలు ఉండగా 46,575 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 24,899 మంది మహిళలు, 21,676 మంది పురుషులు ఉన్నారు. పురుషులతో పోలిస్తే మహిళా ఓటర్లు అధిక సంఖ్యలో ఉండడం గమనార్హం. మొత్తం 299 పోలింగ్ స్టేషన్లు కలవు.

# విలీన సభను విజయవంతం చేయండి

## - వేల్పూర్ భూమయ్య

**సూర్య నిజామాబాద్ రూరల్**

అఖిల భారత రైతు కూలీ సంఘాలు ఏఐకేఎంఎస్ విలీన సభను ,19.01.2025,న మహబూబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించుచున్నామని ,విలీన సభకు రైతు కూలీ సంఘం కార్యకర్తలు, రైతులు , ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని వేల్పూర్ భూమయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని ద్వారక నగర్ లో గల ఐఎఫ్టియు కార్యాలయంలో ప్రెస్మీట్ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగంపై నిర్లక్ష్య వైఖరి కారణంగా వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోతున్న సమయంలో దేశంలోని రెండు అఖిల భారత రైతు కూలీ సంఘాలు ఏఐకేఎంఎస్, విలీనమై రైతాంగ ఉద్యమాలను రూపొందించుకోవడానికి విలీన సభ నిర్వహించుకుంటుందని భూమయ్య



అన్నారు. మరి ముఖ్యంగా రైతాంగ ఉద్యమానికి కేంద్ర ప్రభుత్వం లిఖిత పూర్వకంగా ఇచ్చినటు వంటి హామీని నిలబెట్టుకోవడం లేదని నూతన మార్కెట్ విధానాన్ని తీసుకొస్తుందని ఎంఎస్పి మద్దతు ధరల గ్యారెంటీ చట్టాన్ని పార్లమెంట్లో తీసుక రాలేకపోతున్న నేపథ్యంలో రైతులకు తమ పంటలకు గిట్టుబాటు ధరలు అందలేక రైతులు అప్పుల సంక్షోభంలో కూరుకుపోతున్నారని వారు అన్నారు. రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని గత 52 రోజులుగా జగదీష్ సింగ్ ధ ల్లేవాల ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారని వారు చావు బతుకులో ఉన్న ఈ ప్రభుత్వానికి కనిపించడం లేదానీ భూమయ్య అన్నారు. రెండు రైతుకూలీ సంఘాల విలీన సభకు ప్రాధాన్యత ఉందని అందులో రైతాంగ సమస్యల పట్ల కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా తగిన కర్తవ్యాల్ని రూపొందించుకొని రైతు కూలీ ఉద్యమాల్ని తీవ్రత తరం చేయడానికి ఈ సభ ఉపయోగపడుతుందని భూమయ్య అన్నారు. అందుకుగాను సభను విజయవంతం చేయడానికి రైతులు అధిక సంఖ్యలో పాల్గొనవలసిందిగా భూమయ్య కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేశెట్టి సాయి రెడ్డి, జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అవయవదానం వల్ల మరొకరికి పునర్జన్మ లభిస్తుంది

**సూర్య- బిక్కనూర్**



అవయవదానం వల్ల మరొకరికి పునర్జన్మ లభిస్తుందని, జీవధాన్ సంస్థ ప్రతినిధి శివకుమార్ చెప్పారు. శుక్రవారం మండలంలోని తిప్పాపూర్ గ్రామానికి చెందిన మహిళకు అవయవదానం సర్టిఫికెట్ ను అందజేశారు. గ్రామానికి చెందిన నడిపొల్ల బాలమల్లయ్య గత సంవత్సరం డిసెంబర్ 14వ తేదీన ప్రమాదవశాత్తు యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని భార్య అంగీకారం మేరకు మృతుని అవయవాలు దానం చేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి మాట్లాడుతూ బాల మల్లయ్య మృతి చెందుతూ మరో వ్యక్తికి ప్రాణదానం చేశాడని, ప్రతి ఒక్కరూ అవయవ దానంపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమ్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కుంట లింగారెడ్డి, సింగిల్ విండో సొసైటీ చైర్మన్ ఏనుగు వెంకట్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ స్వామి, బీజేవైఎం మండల అధ్యక్షుడు పైడి రాజశేఖర్ రెడ్డి గ్రామస్తులు ఉన్నారు.

## రిస్కు తగ్గించుకోవాలంటే రక్త పరీక్షలు చేయించుకోవాలి

**సూర్య- నవీపేట్**

మండల కేంద్రంలో గల గ్రామపంచాయతీ కార్యాలయం తో పాటు నాగేపూర్ అంగన్వాడి కేంద్రంలో వై ఆర్ జి కేర్ లింక్ వర్కర్ స్కీం ఆధ్వర్యంలో లోకల్ బాడీ సమావేశాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ రజిత మాట్లాడుతూ.. గ్రామంలో ఉన్న రిస్కు తగ్గించుకోవాలంటే అందరూ రక్త పరీక్షలు చేయించుకోవాలని. సుఖ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. హెచ్ఐవి టిబి ఎస్టిఐ సుఖ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ఆశ వర్కరు, అంగన్వాడి టీచర్, ఏఎన్ఎం, ఐకేపీ సిబ్బంది, లింక్ వర్కర్ కలిసి పని చేస్తే రిస్కును తగ్గించవచ్చని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో లింక్ వర్కర్ వద్దే రవి, పంచాయతీ కార్యదర్శి రవీంద్ర నాయక్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# సాగుకు యోగ్యంగా లేని భూములను గుర్తించి నివేదికలు సమర్పించాలి

**(మొదటి పేజి తరువాయి)**

అన్నారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న ఔషదాలు ర్యాక్ లో ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో కలెక్టర్ మాట్లాడి, వైద్య సేవలు ఎలా ఉన్నాయి అని అడిగారు. ఆసుపత్రిలోని వాక్సినేషన్, స్టోర్ రూం, లేబర్ రూం, వార్డ్స, లను కలెక్టర్ పరిశీలించారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, జడ్పీ సీఈవో చందర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. చంద్రశేఖర్, జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, తహసీల్దార్ గంగాసాగర్, ఎంపీడీఓ సంతోష్, మెడికల్ ఆఫీసర్ ఆస్మా అఫ్షీమ్, వ్యవసాయ, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# నగరంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమిపూజ చేసిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**(మొదటి పేజి తరువాయి)**

సూర్యనారాయణ మున్సిపల్ నగర మేయర్ నీతు కిరణ్తో పాల్గొని భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు 14th ఫైనాన్స్ ధ్వరా ప్రతి డివిజన్ కు పదిలక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు అందులో భాగంగా నగరంలో పలు డివిజన్లో అభివృద్ధి కార్యక్రమాలు సీసీ రోడ్, డ్రైనేజ్ నిర్మాణ పనులకు నేడు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. సీసీ రోడ్, డ్రైనేజ్ నిర్మాణ పనులు నాణ్యతతో ఎటువంటి జాప్యం లేకుండా త్వరతగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్లను, అధికారులను ఆదేశించడం జరిగింది.నిజామాబాదు అర్బన్ నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా నియోజకవర్గం అభివృద్ధి కొరకు ప్రత్యేక నిధులు వంద కోట్లు మంజూరు చేయాలనీ ఇంచార్జ్ మంత్రి జూపల్లి కి, ముఖ్యమంత్రి రేవంత్ దృష్టికి తీసుకుపోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు 35 వ డివిజన్ ఎర్రం సుధీర్, 36 వ డివిజన్ మాస్టర్ శంకర్ ,37 వ డివిజన్ ఉమా రాణి,ముత్యాలు గారు,43 వ డివిజన్ స్రవంతి రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సొంతింటి కల నిజం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేస్తుంది

**(మొదటి పేజి తరువాయి)**

పారదర్శకంగా ఎంపిక చేయాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ ,పోలీసు అధికారులు భూ సమస్యల్లో తల దూర్చరాదని అన్నారు. వాస్తవ0 ఆలోచించకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన నాయకులను గెలిపించుకోవాలని మున్సిపల్ ఎలక్షన్ మరియు సర్పంచ్ జెడ్పిటిసి మరియు ఎంపీటీసీ ఎలక్షన్ కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన అభ్యర్థులను భారీ ఎత్తున గెలిపించుకోవాలని మీ ఊరుని పట్టణాన్ని అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, నాగేశ్వరావు, గంగా శంకర్, రవి, పల్లె రమేష్ ఉన్నారు.

## ప్రమాదరహిత ప్రయాణానికి ప్రతి ఒక్కరు సహకరించాలి

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



రోడ్లపై ప్రయాణించే వాహనదారులు రోడ్డు నియమ నిబంధనలు పాటించి ప్రమాద రహిత ప్రయాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం బాన్సువాడ ఆర్టీసీ డిపోలో జాతీ య రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా రోడ్డు భద్రత నియమాలపై ఆర్టీసీ డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ., రోడ్డుపై ప్రయాణించేటప్పుడు ద్విచక్ర వాహనదారులు తప్పనిసరి హెల్మెట్, కార్లు, భారీ వాహనాల్లో ప్రయాణించే వారు సీటు బెల్టు ధరించి, డ్రైవింగ్ చేసేటప్పుడు ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదని, ప్రమాదాలు జరగడం వలన ఎంతో మంది జీవితాలు అర్ధాంతరంగా వారి కుటుంబాలు రోడ్డుపై పడుతున్నాయన్నారు. ట్రాఫిక్ నిబంధనలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండి వాహనదారులకు నిబంధనలపై అవగాహన కల్పించినట్లయితే ప్రమాదాలు జరగకుండా ఉంటుందన్నారు. ఎటువంటి ప్రమాదాలు లేకుండా విధులు నిర్వహించిన డ్రైవర్లు అబ్బాస్ అలీ, పీవీ రెడ్డి, గణేష్ లను శాల్వతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ సరితా దేవి, సీఐ జాను బాయ్, సూపరింటెండెంట్ బసంత్, రాజారాం, ఆర్టీసీ డ్రైవర్లు కండక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య కామారెడ్డి**

స్థానిక కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర డైరెక్టర్ సలీం ఆధ్వర్యంలో క్యాలెండర్ సిపిఓ రాజారాం చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగిందని తెలిపారు.సహ చట్టం 2005 నూతన సంవత్సర కాలమాని 2025 నీ ఆవిష్కరించిన కామారెడ్డి జిల్లా ముఖ్య ప్రణాళిక%స్త్ర% అధికారి ఆర్.రాజారాం శుక్రవారం రోజున కామారెడ్డి జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం - 2005 యొక్క 2025 నూతన సంవత్సర కాలమానిని కామారెడ్డి జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఆర్.రాజారాం ఆవిష్కరించడం జరిగినది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 కామారెడ్డి జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయంలో 100% అమలవుతుంది అని తెలియజేస్తూ సమాచార



హక్కు చట్టం 2005 ప్రజలలో తీసుకెళ్లి అవగాహన కార్యక్రమాలు చేస్తూ ప్రజలను జాగృతం చేస్తున్న సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఎంఏ సలీం మరియు రాష్ట్ర అధ్యక్షులు ఎం రాజన్న మరియు ప్రతినిధులు అందరినీ ఆయన అభినందించారు అలాగే ప్రతి పౌరుడు సమాచార హక్కు చట్టం గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందని తెలియజేస్తూ వారికి కావలసిన సమాచారాన్ని సంబంధిత కార్యాలయాల ద్వారా నేరుగా తీసుకోవచ్చునని తెలియజేశారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ప్రజా సమాచార అధికారి మరియు సహాయ సమాచార అధికారి మరియు అప్లిట్ అధికారులు అందుబాటులో ఉంటారని తెలియజేశారు. ఈ సందర్భంగా చీఫ్ ప్లానింగ్ అధికారసమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ సభ్యులు అందరిని అభినందించా రూ. ఇటీ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్ ఎంఏ సలీం మరియు రాష్ట్ర అధ్యక్షులు ఎం రాజన్న కామారెడ్డి జిల్లా అధ్యక్షులు శివపూజ లింబయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వి భాస్కర్ మరియు కట్లకుంట్ల రామచంద్రరావు జోనల్ అధ్యక్షులు సిర్నాపల్లి ప్రదీప్ కుమార్ మరియు ఇక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేటలో నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఎన్నిక

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలం నూతన ప్రెస్ క్లబ్ ను శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ర్యాకం సురేష్, ఉపాధ్యక్షులుగా గుర్రాల రమేష్, కార్యదర్శిగా జనగాం వంశీ, కోశాధికారిగా బద్రి స్వామి, సభ్యులుగా కుంటోళ్ల యాదయ్య, బత్తుల రాజేందర్, మహేశ్వరం నర్సింలు, రంగ భాస్కర్ గౌడ్, పన్యాల చంద్రకాంత్, సునీల్ రెడ్డి, చౌదరి సురేష్, ఎం కిషోర్ లు ఎన్నికయ్యారు

## సర్వేను పర్యవేక్షించిన మండల ప్రత్యేక అధికారి అపర్ణ

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలంలోని ఆర్గొండ, బసనపల్లి గ్రామాల్లో రేషన్ కార్డులు మరియు రైతు భరోసా పథకానికి సంబంధించిన వెరిఫికేషన్ కార్యక్రమం గురువారం నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి అపర్ణ ఈ సర్వేను పర్యవేక్షించి, గ్రామస్థుల కుటుంబాల వివరాలను సేకరించడంలో భాగస్వామ్యం అయ్యారు. పథకానికి అర్హులైన వారి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రఘురాం, మండల వ్యవసాయ అధికారి శృతి పాల్గొన్నారు.

## మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులకు భారికేడ్ల అందజేత

**సూర్య ఇందూరు**




నిజామాబాద్ మెడికవర్ ఆసుపత్రి వారి సౌజన్యంతో ప్రజల సౌకర్యార్థం ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రధాన కూడళ్ల వద్ద ఏర్పాటు చేసే భారికేడ్లేను శుక్రవారం రోజున ట్రాఫిక్ ఏసీపీకి అందజేశారు. నిజామా బాద్ పోలీస్ కమిషనరేట్ లోని ట్రాఫిక్ పోలీసులకు 50 భారికేడ్లను ఇవ్వటం జరిగినది. మెడికవర్ ఔట్ పేషంట్ ప్రాంగణము నందు ఆసు పత్రి యాజమాన్యం తరపున ఆసుపత్రి హెడ్ స్వామి ట్రాఫిక్ ఏసిపి నారా యణ కి అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ ప్రసాద్ ఎస్సైలు ట్రాఫిక్ సిబ్బంది, మార్కెటింగ్ హెడ్ వినయ్ కుమార్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## పి ఆర్ టి యు తెలంగాణ క్యాలెండర్ ను ఆవిష్కరించిన కామారెడ్డి జిల్లా విద్యాధికారి ఎస్. రాజు

**సూర్య కామారెడ్డి**



పి ఆర్ టి యు తెలంగాణ కామారెడ్డి జిల్లా పక్షాన జిల్లా విద్యాధికారి ఎస్.రాజుకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని పి ఆర్ టి యు తెలంగాణ జిల్లా అధ్యక్షులు అంబీర్ మనోహర్ తెలిపారు. అనంతరం క్యాలెండర్ ఆవిష్కరణ జిల్లా విద్యాధికారి చేతుల మీదుగా జరిగింది. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు తెలంగాణ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు అంబీర్ మనోహర్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి జనపాల లక్ష్మీరాజం, రాష్ట్ర మరియు జిల్లా బాధ్యులు గిరి, ఆనంద్, శ్రీధర్ రావు, సురేందర్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ కు ఎన్నికైన జిల్లా క్రీడాకారులు

**సూర్య నిజామాబాద్ రూరల్**



ఈనెల 18 నుండి 22 వరకు మహారాష్ట్ర రాష్ట్రంలోని నాగపూర్ జిల్లాలో జరిగే 62వ జాతీయ స్థాయి జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ కోసం, తెలంగాణ బాలుర, బాలిక జట్టు ను ఎంపిక చేసి వారికీ తెలంగాణ బాల్ బ్యాడ్మింటన్ సంఘం ఆధ్వర్యంలో సన్నదత శిబిరాన్ని ఈనెల 11వ తేదీ నుండి 16వ తేదీ వరకు ఏఎస్ రావు నగర్ మారుతి బాల్ బ్యాట్మెంటన్ గ్రౌండ్స్ లో సన్నదత శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ రోజు సన్నదాత శిబిరం ముగింపు కార్యక్రమం నిర్వహించి తుది జట్టు ను ఎంపిక చేయడం జరిగింది.తుది జట్టులో నిజామాబాద్ జిల్లా క్రీడాకారులు సాయి శివ, పండరి, స్ఫూర్తి ఎంపిక కావడం జరిగింది. క్రీడాకారుల ఎంపిక పట్ల తెలంగాణ బాల్ బ్యాడ్మింటన్ సంఘం ప్రధాన కార్యదర్శి వివి రమణ,జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంఘం అధ్యక్షులు మానస గణేష్, ప్రధాన కార్యదర్శి శ్యామ్, ఉపాధ్యక్షులు కిషోర్, కిషన్,రంజిత్ నరసయ్య,రాజ్ కుమార్, వ్యాయమా ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు విద్యాసాగర్ రెడ్డి,మల్లేష్ గౌడ్, కోశాధికారి రాజేశ్వర్,కామారెడ్డి జిల్లా అధ్యక్షులు నర్సింగరావు,కార్యదర్శి కృష్ణమూర్తి, తెలంగాణ రెసిడెన్షియన్స్ స్కూల్ డిస్టిక్ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ నీరజ గారు, సంఘ సభ్యులు నాగేష్, మాధురి సురేష్, వినోద్, భాగ్య, సీనియర్ క్రీడాకారులు తదితరులు అభినందించారు.

## అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె విజయ్ కుమార్

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డిలోని ప్రభుత్వ డిగ్రీ మరియు పి. జీ. కళాశా లలో బోధించుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు కళా శాల ప్రిన్సిపల్ డాక్టర్ కే.విజయ్ కుమార్ ఒక ప్రకట నలో తెలిపారు. ఖాళీలు ఈ విధంగా ఉన్నాయి తెలుగు అధ్యాపక పోస్టు..1 చరిత్ర అధ్యాపక పోస్ట్...1అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులో 55% మార్కులతో పీజీ పాసై ఉండాలి. ఎస్సీ ఎస్టీలకు 50 శాతం సరిపోతుంది. పిహెచ్. డి./ నెట్/ సెట్/ బోధనానుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుంది. ఎంపిక ప్రక్రియ కళాశాల విద్యా కమీషనర్ నిబంధనల ప్రకారం జరుగుతుంది. ఆసక్తి గల అభ్యర్థులు రేపటినుండి అనగా ఈనెల జనవరి 18తారీకు నుండి 20 తారీకు వరకు సాయంత్రం 4 గంటలలోపు తమ దరఖాస్తులు కళాశాల పనివేళల్లో కళాశాల యందు అందజేయాలి. ఇంటర్వ్యూలు ఈనెల జనవరి 22 లిఉదయం 10 గంటలకులి ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కామారెడ్డి (స్వయం ప్రతిపత్తి) నందు నిర్వహించబడతాయి.

## అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**సూర్య,భీమ్‌గల్:**

అనుమతి లేకుండా ఇసుక లోడ్ తో వస్తున్న ట్రాక్టర్ ను పట్టుకున్నట్లు ఎస్సై జీ.మహేష్ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. మొన్న అర్ధరాత్రి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా టౌన్ లో ఇసుక లోడ్ తో వస్తున్న ట్రాక్టర్ ను పట్టుకున్నట్లు, ఇసుక కు సంబందించిన అనుమతి పత్రాలు చూయించుమని అడుగగా ఎలాంటి పత్రాలు లేవని చెప్పడం జరిగిందనీ. దాంతో ట్రాక్టర్ ను పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించి సీజ్ చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై మహేష్ పేర్కొన్నారు.

## డ్రంకన్ డ్రైవ్లో పట్టుబడిన 5 గురు వ్యక్తులకు జైలు శిక్షా 19 మందికి జరిమానా

**సూర్య ఇందూరు :**

మద్యం తాగి వాహనాలు నడిపినటువంటి 24 మందికి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పి.ప్రసాద్ కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్ జాన్ ముందర హాజరుపరచగా 19 మందికి రూపాయలు జరిమా 43500 /- జరిమానా విధించి, 1. గేనే సునీల్ తండ్రి శ్రావణ్ నివాసము గాజులపేట్ అను వ్యక్తికి ఒకరోజు జైలు శిక్ష 2. కాదా సి వినోద్ తండ్రి మల్లయ్య నివాసము ఎల్లమ్మ గుట్ట 3. బి ప్రవీణ్ తండ్రి కాంతయ్య నివాసము దుబ్బ 4. రామ్ రెడ్డి తండ్రి రాజయ్య నివాసం గంగస్థాన్ 5) గోలి కార్ దినేష్ తండ్రి హరిలాల్ నివాసము నాగారం అను వ్యక్తులకు రెండు రోజుల జైలు శిక్ష విధించడం జరిగిందన్నారు.



## సాఫ్ట్ బాల్ క్రీడాకారులను సన్మానించిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి

**సూర్య నిజామాబాద్ రూరల్**

ఇటీవల జమ్మూ కాశ్మీర్ లో జరిగిన జాతీయ సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలలో బంగారు పతకాలు సాధించిన జిల్లా క్రీడాకారులను ఈరోజు ఉదయం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతిరెడ్డి సన్మానించినట్లు జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు వి ప్రభాకర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగా మోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి బొజ్జ మల్లేష్ గౌడ్, జిల్లా సీనియర్ వ్యాయమ ఉపాధ్యాయులు సంగీతరావు, జిల్లా బేస్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సొప్పరి వినోద్ లు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఆర్మూర్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థి

**సూర్య నిజామాబాద్ రూరల్**



ఈనెల 12వ తేదీన కల్లెడ ఉన్నత పాఠశాల లో ఆదివారం జూనియర్ బాలుర హ్యాండ్ బాల్ పోటీలలో ఉమ్మడి జిల్లా జట్టు ఎంపికల లో వివేక్ ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక అయ్యాడని ఆర్మూర్ సాంఘిక సంక్షేమ ప్రిన్సిపల్ పూర్ణచందర్, తెలిపారు. ఈనెల 18 నుంచి 20 వరకు కరీంనగర్లో నిర్వహించే ఇంటర్ డిస్టిక్ హ్యాండ్ బాల్ పోటీలలో . వివేక్ పాల్గొంటారని వైస్ ప్రిన్సిపల్ సాయన్న, దయ్యాలు, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దిలీప్, ప్రేమ్, రవి, స్వామి, వ్యాయామ ఉపాధ్యాయులు పీడి జ్ఞానేశ్వర్, రాజేందర్ పాఠశాల కళాశాల బృందం నాన్ టీచింగ్ స్టాఫ్ అభినందించారు.

## నెడే డయల్ యువర్ ATM (RTC.Logistics )

**సూర్య ఇందూర్**



ఉమ్మడి జిల్లా నిజామాబాద్ మరియు కామారెడ్డి జిల్లా ప్రజలకు తేలియజేయునది ఏమనగా తెలంగాణా రాష్ట్ర ఆర్.టి.సి.కార్గో సేవా విభాగం ద్వార నడపబడుతున్న ఆర్.టి.సి.కార్గోలో మీకు ఏమైన సందేహాలు గాని, సుచనలు గాని ఉంటే ఆర్టీసీ కార్గోకి చూచించగాలరని PHON NO 8125448423 గల నంబర్ కి కాల్ చేయగలారని. Sri Paul ATM (Logistics) (ASST TRAFFIC MANAGER CARGO ) Nizamabad% తెపిపారు.. కావున ఉమ్మడి జిల్లానిజామాబాద్ మరియు కామారెడ్డి జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుచున్నాము.

## రెడ్డి సంక్షేమ సంఘం కోసం తన వంతు కృషి చేస్తా

**సూర్య- బిక్కనూర్**



రెడ్డి సంక్షేమ సంఘం కొరకు తన వంతు కృషి చేస్తానని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి చెప్పారు.శుక్రవారం మండలంలోని తిప్పాపూర్ గ్రామ రెడ్డి సంఘ ఆధ్వర్యంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డిని శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్డి కులస్తుల లో ఎంతోమంది నిరుపేదలు ఉన్నారని, వారిని ఆదుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, రెడ్డిల సంక్షేమానికి తన వంతుగా కృషి చేస్తానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘ సభ్యులు భీమ్ రెడ్డి, కుంటా లింగారెడ్డి,దుర్గారెడ్డి, గ్రామ రెడ్డి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలపై క్షేత్రస్థాయి లో పరిశీలన

## - అదనపు కలెక్టర్ విక్టర్‌తో ఆర్డీఓ మన్నే ప్రభాకర్

**సూర్య ఎల్లారెడ్డి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రభుత్వ పథ కాలపై శుక్రవారం కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్, ఎల్లారెడ్డి ఆర్డిఓ మన్నె ప్రభాకర్ , తహసిల్దార్ అల్లం మహేందర్ కుమార్ తో కలిసి ఎల్లారెడ్డి మండలం లోని లక్ష్మ పూర్ గ్రామం లొ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు ప్రభుత్వ ఆదేశాల మేరకు యెల్లారెడ్డి మండలంలోని లక్ష్మ పూర్ గ్రామంలో ప్రభుత్వ పథకాలైన రేషన్ కార్డ్, రైతు భరోసాల పై సర్వే చేస్తున్న వ్యవసాయ ,అధికారులను అడిగి తెలుసుకున్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు అందాలనే ఉద్దేశం తో క్షేత్ర సాయి సర్వే నిర్వహిస్తున్నామని అన్నారు ప్రభుత్వ పథకాలపై 16 నుండి 20 వరకు వివిధ గ్రామాలలో క్షేత్రస్థాయి పరిశీలన జరుగుతుందని అన్నారు. ఇందులో భాగంగా



రైతు భరోసా వెరిఫికేషన్ అనగా ప్రభుత్వ పథకాలపై క్షేత్రస్థాయి పరిశీలన చేస్తున్న వ్యవసాయ శాఖ అధికారులకు పలు సూచనలు చేశారు డిటిసిపి లేఅవుట్సు, మరియు నాలా "న్వెన్షన్ అయిన భూములకు, స్థలానికి రైతుబంధు వస్తున్నట్లయితే అట్టి స్థలాన్ని గుర్తిస్తామని, అలాగే రేషన్ కార్డ్ రీవెరిఫికేషన్ లో భాగంగా ప్రతి గ్రామంలోని ప్రతి ఇంటికి పెల్లి రేషన్ కార్డు రీ వెరిఫికేషన్ చేస్తున్నామని అన్నారు. అలాగే అర్హులైన కుటుంబాలకు మొదటగా వితంతువులకు, వికలాంగులకు, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని అలాగే ఆయా గ్రామలలోని గుడిసెలు, రేకుల ఇండ్లకు, ఇందిరమ్మ ఇల్లు ఇచ్చేందుకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని ఇంటింటి సర్వే నిర్వహి స్తున్నామనీ తెలిపారు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఒక కుంట భూమి కూడా లేని కుటుంబాలకు 12 వేల రూపాయలు ఇస్తారు అని ప్రభుత్వం ప్రకటించిన సందర్భంగా ఉపాధి హామీ పథకంలో 20 రోజులు పని చేసి ఉండిన వారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వస్తుందని ప్రతి ఇంటి కి వెళ్లి వెరిఫికేషన్ చెయ్యాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు , ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అల్ల మహేందర్ కుమార్, ఎంపిడిఓ అతి నారపు ప్రకాష్, రెవెన్యూ గిర్ధావర్ శ్రీనివాస్, వ్యవసాయ శాఖ ఏ ఈ వో లు ముఖిద్ గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహిళలలో అక్షరాస్యతను పెంపొందించాలి

**సూర్య- బిక్కనూర్**



మహిళలలో అక్షరాస్యతను పెంపొందిస్తే ఉపాధి అవకాశాలు లభిస్తాయని మహిళా శిశు సంక్షేమ శాఖ సాధికారత కేంద్ర సిబ్బంది సౌందర్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక అంగన్వాడి కేంద్రంలో మహిళలకు అక్షరాస్యతపై అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలంటే ప్రతి మహిళకు చదువు అవసరమని, ఆర్థిక అక్షరాస్యత సంపాదించినప్పుడే ఉపాధి అవకాశాలు లభిస్తాయని, ప్రతి మహిళ ఆర్థికంగా ఉపాధి అవకా శాలు కల్పించుకొని అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. చిన్నారుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సుకన్య సమృద్ధి యోజన పథకం ద్వారా డబ్బులను పొదుపు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇండస్ట్రియల్ డిపార్ట్మెంట్ రచన,అంగన్వాడి టీచర్లు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## వేముల రోహిత్ వర్ధంతి

**సూర్య మోర్తాడ్**



భారతీయ పి హెచ్ డి స్కాలర్ అయిన వేముల రోహిత్ 9 వ వర్ధంతిని దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో గల అమరవీరుల స్తూపం వద్ద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సంఘం అధ్యక్షులు రాజారాం కార్యక్రమం అనంతరం ఒక ప్రకటన విడుదల చేశారు. యూనివర్సిటీ లో కుల వివక్ష మీద పోరాడిన యోధుడని అభివర్ణించారు. వేముల రోహిత్ కు అడుగడుగున అవమానాలు, కుల వివక్షలను తట్టుకొని సమస్యలను ధైర్యం గా ఎదుర్కొని తన పోరాటాన్ని కొనసాగించిన సంఘటనలను ప్రకటనలో ద్వారా గుర్తు చేశారు. భారత రాజ్యాంగం చూపిన విధంగా సమానత్వం పాటించిన రోజున ఇదే మనం రోహిత్ కు ఇచ్చే ఘనమైన నివాళులు అన్నారు. ఈ కార్యక్రమంలో మామిడి గంగాధర్, పి. శేఖర్, మోత్కుమూర్తి, విజయ్, బాబురావు తదితరులు పాల్గొన్నట్లు ప్రకటనలో రాజారాం తెలిపారు.

## ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సర్వే పక్కగా నిర్వహించాలి

### - జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్

**సూర్య,లింగంపేట్**



ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సర్వేను పక్కాగా నిర్వహించాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్ అన్నారు.ఆయన శుక్రవారం లింగంపేట్ మండలంలోని ముంబాజిపేట్, కొండాపూర్, భవానిపేట్, ముంబాజిపేట్ తండా,గ్రామంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోస సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించి సర్వే నిర్వాహకులకు పలు సూచనలు ఇచ్చారు.లబ్ధిదారుల ఆధార్ కార్డ్ బ్యాంక్ అకౌంట్ తీసుకోవాలని వారికి సూచించారు.వీరి వెంట కార్యదర్శిలు పవన్ కుమార్,జరుపుల జైల్ సింగ్, టెక్నికల్ అసిస్టెంట్ పెద్ది రాజు,ఐకెపి సీసీ అంజయ్య,ఉపాధిహామీ క్షేత్ర సహాయకుడు సాయ గౌడ్,వివోఎస్ స్వప్న,రమేష్, గ్రామపంచాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పసుపు బోర్డ్ ఏర్పాటు ఘనత ఎంపీ అరవింద్ దే.....

**సూర్య,భీమ్‌గల్**



నిజామాబాద్ లో పసుపు బోర్డు ఏర్పాటు చేయించిన ఘనత ఎంపీ అరవింద్ కే దక్కుతుందని బాల్కొండ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జి ఏలేటి మల్లికార్జున్ రెడ్డి అన్నారు. శుక్రవారం భీమ్‌గల్ పట్టణంలోని ఎల్.జే ఫంక్షన్ హాల్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. పసుపు బోర్డు ఏర్పాటు కాగానే తామే తెచ్చామని జబ్బలు చరుచుకుంటున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు పసుపు బోర్డు గురించి మాట్లాడే అర్హతలు లేవన్నారు. 40 ఏండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నిజామాబాదు లో పసుపు బోర్డు ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. పసుపు బోర్డు ఏర్పాటు చేయించాలని ఎంపీ అరవింద్ పై దాడులు చేయించిన బీఆర్ఎస్ బోర్డు ఏర్పాటు కాగానే బోర్డు ఏర్పాటు లో కవిత ప్రమేయం ఉందని చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు. పసుపు బోర్డు ఏర్పాటు చేయడం లో కవిత ప్రమేయం ఏమి లేదన్నారు. ఎంపీ కృషి ఏర్పాటు చేసిన పసుపు బోర్డు తో రైతులు స్వచ్ఛందంగా ఎంపీ చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్నారని, కాంగ్రెస్, బీఆర్ఎస్ లు కూడ అభినందనలు తెలిపి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని సూచించారు. పసుపు బోర్డు ఎంపీ అరవింద్ తెచ్చారని తాము గర్వంగా చెబుతున్నట్టు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ లు అమలు చేయడం లో పూర్తిగా విఫలం అయ్యిందని, వారి పాలనలో రైతులు, మహిళలు, నిరుద్యోగులతో పాటు అన్ని వర్గాలు నిరాశ తో ఉన్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ కి చిత్తశుద్ధి ఉంటే ఎన్ఎస్ఎస్ షుగర్ ఫ్యాక్టరీ తెరిపించాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు ప్రజల కొరకు బీజేపీ పోరాటం చేస్తుందని హెచ్చరించారు. పసుపు బోర్డు ఏర్పాటు చేసిన ఎంపీ అరవింద్ ను అభినందిస్తూ కాంగ్రెస్ నాయకులు, బీఆర్ఎస్ నాయకులు చిత్త శుద్ధి నిరూపించుకోవాలని సూచించారు. అనంతరం బస్టాండ్ ఆవరణలో ప్రధాని మోడీ, మంత్రి పియుష్ గొయల్, ఎంపీ అరవింద్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.

## చికిత్స పొందుతు యువకుడు మృతి

**సూర్య,లింగంపేట్**



లారీ ఢీకొన్న ప్రమాదంలో గాయపడిన యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన మండలంలోని కొయ్య గుండు తాండాలో చోటుచేసుకుంది. లింగంపేట్ ఎస్సై సుధాకర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని ముస్తాపూర్ తాండాకు చెందిన సభావాత్ మోహన్ 29 అనే యువకుడు ఈనెల 16 గురువారం సాయంత్రం పశువులను తీసుకుని ఇంటికి వస్తుండగా మూస్తాపూర్ గ్రామ శివారులో రోడ్డు పక్కనుండి నడుచుకుంటూ వెళ్తున్న యువకున్ని కామారెడ్డి నుండి లింగంపేట వైపు వస్తున్న టీఎస్ 12 యు డి 4138 నెంబర్ గల లారీ డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా లారీని నడుపుతూ మోహన్ ను వెనక నుండి ఢీకొనడంతో మోహన్ లారీ క్రిందపడి ఇరుక్కుపోగా నడుము భాగంలో ఇతర చోట్ల బలమైన దెబ్బలు తగలడంతో తీవ్రంగా గాయపడ్డా అతనిని వెంటనే స్థానికులు 108 అంబులెన్స్ లో కామారెడ్డి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు.పరిస్థితి విషమించడంతో అతని మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించగా శుక్రవారం ఉదయం ఐదు గంటలకి చికిత్స పొందుతూ మృతి చెందాడని పేర్కొన్నారు. మృతుని తండ్రి సభావాత్ అమ్రియ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై తెలిపారు.



## ఎమ్మెల్యేను కలిసిన మహోదయ క్లబ్ సభ్యులు..

**సూర్య- నవీపేట్**

మాజీమంత్రి,బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డిని శుక్రవారం నిజామాబాద్ వారి నివాసంలో నూతనంగా ఏర్పడిన నవీపేట్ మహోదయ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు మొస్రా సాయరెడ్డి, భవంతి గోవర్ధన్ ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహోదయ క్లబ్ పాలకవర్గ సభ్యులు రాజేందర్ కుమార్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, భగవాన్, శ్రీనివాస్, గంగాధర్ గౌడ్, బాల్ రాజు గౌడ్, హన్మరెడ్డి, సత్యం, బాల్ రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## షబ్బీర్ అలీ నివాసంలో వైద్య ఆరోగ్యశాఖ పై సలహాలు సూచనలు చేసిన డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి

**సూర్య కామారెడ్డి**



దేశ ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజీస్ట్ పద్మభూషణ్ అవార్డు గ్రహిత డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర్ రాజానర్సింహా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ గారి నివాసంలో మర్యాదపూర్వకంగా భేటీ కావడం జరిగింది. డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి తో ఐదు శాఖ పై పలు సలహాలు సూచనలు తీసుకున్నారు ప్రక్షాళన చేయాల్సిందిగా ఆలోచనలో ఉన్నట్లు మంత్రి దామోదరం రాజనర్సింహ ఉన్నారు ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ నివాసంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకొని భేటీ అయినట్లు విశ్వసనీయ సమాచారం.

## టాఫిక్ సిబ్బందితొ పాటు పోలీసుల వినూత్న ప్రయత్నం

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ మహేష్ తొ పాటు రోడ్ సేఫ్టీ లైన్ మేనేజర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ జాతీయ భద్రత ప్రతిజ్ఞ సందర్భంగా హెల్మెట్ పెట్టుకున్న వాళ్లకు సీట్ బెల్ట్ పెట్టుకున్న వాళ్లకు ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ మహేష్ స్వీట్లు అందజేయడం జరిగినది.. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మహేష్ మాట్లాడుతూ వాహనదారులకు హెల్మెట్ తప్పకుండా ధరించాలని సీట్ బెల్ట్ పెట్టుకోవాలని తాగి డ్రైవింగ్ చేయరాదని. తెలియజేశారు. హెల్మెట్ పెట్టుకున్న వాళ్లకు స్వీట్లు పంచుతూ వాహనదారులను అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ట్రాఫిక్ సిబ్బంది హరీష్,, మైసయ్య,, మురళి,ప్రేమ్ చంద్. ట్రాఫిక్ సేఫ్టీ లైన్ మేనేజర్ వంశీకృష్ణ, సిబ్బంది ఆకాష్,సుధాకర్, చంద్రకాంత్, తదితరులుపాల్గొన్నారు

## రైతు భరోస సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి

### -అడిషనల్ కలెక్టర్ విక్టర్

**సూర్య,లింగంపేట్ -1**

రైతులకు రైతు భరోసా అందించేందుకు చేస్తున్న సర్వేను పారదర్శకంగా చేపట్టాలని అడిషనల్ కలెక్టర్ విక్టర్ అధికారుల ఆదేశించారు.ఆయన శుక్రవారం లింగంపేట్ మండలంలోని శెట్పల్లి సంగారెడ్డి గ్రామంలో నిర్వహిస్తున్న రైతు భరోసా సర్వేను సందర్శించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అధికారులతో మాట్లాడుతూ రైతు భరోసా సర్వేలో సాగుకు యోగ్యమైన భూములను ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పక్కగా నిర్వహించాలని పేర్కొన్నారు.అర్హులైన రైతులందరికీ రైతు భరోసా అందేలా సర్వే చేపట్టాలన్నారు.సర్వేలు పాల్గొన్న అధికారులు తహసిల్దార్ నరేందర్, వ్యవసాయ అధికారి అనిల్ కుమార్,డిప్యూటీ తహసిల్దార్ సంగమేశ్వర్ రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.



# గ్రామాల్లో సర్వే ను పారదర్శకంగా నిర్వహించాలి.

## - జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్

**సూర్య నాగిరెడ్డిపేట్**



ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు సంబంధించి గ్రామాలలో నిర్వహిస్తున్న సర్వే ను అధికారులు పారదర్శకంగా నిర్వహించాలని, అర్హులైన లబ్ధిదారులను గుర్తించాలని జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్ అధికారులను ఆదేశించారు. ఆయన శు క్రవారం నాగిరెడ్డిపేట్ మండలంలోని ధర్మారెడ్డి గ్రామంలో అధికారులు నిర్వహిస్తున్న రైతు భరోసా, రేషన్ కార్డుల సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన పేద కుటుంబాలకు అందే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు సంబంధించి గ్రామాలలో వివిధ శాఖల అధికారులు సర్వే ను నిర్వహిస్తున్నారని, సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని, అర్హులైన లబ్ధిదారులను గుర్తించాలని ఆయన అధికారులను ఆదేశించారు. రైతు భరోసా కు సంబంధించి వ్యవసాయానికి యోగ్యంగా లేని భూములను అధికారులు సర్వేల ద్వారా గుర్తిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో 1060 ఎకరాల భూములు వ్యవసాయ యోగ్యానికి లేనట్టుగా గుర్తించడం జరిగిందని ఆయన తెలిపారు. అధికారులకు అందిన జాబితా ప్రకారం అధికారులు రేషన్ కార్డుల సర్వే ను నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. జాబితాలో పేర్లు లేని వారి గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఆర్ డి వో మన్నే ప్రభాకర్, తహసీల్దార్ శ్రీనివాస్ రావు, ఎంపీడీవో ప్రభాకర్ చారి, వ్యవసాయ అధికారి సాయికిరణ్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ మొహమ్మద్, పంచాయతీ కార్యదర్శి రమేష్ , తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురి దొంగల అరెస్టు

## - వివరాలు వెల్లడించిన ఏఎస్పీ

**కామారెడ్డి క్రైం, సూర్య**



ఉమ్మడి జిల్లాలో పలు దొంగతనాలకు పాల్పడిన ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు కామారెడ్డి సబ్ డివిజన్ ఏఎస్పీ చైతన్య రెడ్డి తెలిపారు. గురువారం పట్టణ పోలీస్ స్టేషన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ నెల 10న కామారెడ్డిలోని అశోక్ నగర్ కాలనీలో గల ఐదు ఆలయాల్లో జరిగిన దొంగతనంపై ఆలయ ఛైర్మన్ ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేపట్టారు. గురువారం హౌసింగ్ బోర్డు కాలనీ వద్ద ముగ్గురు అనుమానితుల్ని పట్టుకున్నారు. విచారణలో కామారెడ్డి పీఎస్ పరిధిలో 5, దేవునిపల్లి పరిధిలో 3, భిక్కనూరు, రామారెడ్డి, ఎడపల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో ఒక్కొక్కటి చొప్పున మొత్తం 11 దొంగతనాలు చేసినట్లు తేలింది. కేసులో కామారెడ్డికి చెందిన నిమ్మలవోయిన సురేష్, డిచ్ పల్లి మండలం నడిపల్లికి చెందిన రుద్రబోయిన గణేశ్, ఎడపల్లి మండలం తాడెం గ్రామానికి చెందిన గాజుల శ్రీధర్ లను అరెస్ట్ చేశారు. వీరి వద్ద నుంచి రూ.4లక్షల విలువ చేసే మూడు గ్రాముల బంగారం, మూడు బైకులు, రెండు మైక్ సెట్లు, ఒక ఆటో, ఒక మేక, 7 జతల వెండి కండ్లు, ట్రాక్టర్ బ్యాటరీ, సెల్ ఫోన్ రికవరీ చేశారు. నిందితులను రిమాండ్ కు తరలించనున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి, ఎస్సై శ్రీరామ్, సిబ్బంది పాల్గొన్నారు.

# పసుపు బోర్డుకు ప్రత్యేక నిధులు కేటాయించాలి.

## - కేంద్ర ఆర్థిక శాఖ మంత్రినీ కోరిన ఎంపీ ధర్మపురి

**సూర్య నిజామాబాద్ ప్రతినిధి**

నిజాంబాద్ జిల్లాకు కేటాయించిన జాతీయ పసుపు బోర్డు కు ఫిబ్రవరి 1న నిర్వహించే కేంద్ర బడ్జెట్లో ప్రత్యేక నిధులు కేటాయించాలని కేంద్ర ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్ ని ఎంపీ ధర్మపురి అరవింద్ కోరారు. కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి కార్యాలయంలో శుక్రవారం మంత్రి నిర్మలా సీతారామన్ ను ఎంపీ ధర్మపురి అరవింద్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలో ఇటీవలి పరిణామాలను వివరించారు. దశాబ్దాలుగా పసుపు రైతులు ఎదురు చూస్తున్న జాతీయ పసు పు బోర్డు ప్రారంభించ డంపై పసుపు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న ఆనం దోత్సాహాలను మంత్రికి ఎంపీ ధర్మపురి అరవింద్ వివరించారు. అదేవిధంగా పసుపు రైతుల పక్షాన కేంద్రమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# వైద్య ఆరోగ్యశాఖ పేరిట ఆర్.ఎం.పి,పి ఎం పి,వద్ద వసూళ్లు

**సూర్య కామారెడ్డి**



తాను మెడికల్ ఆఫీసర్ నని డిఎం హెచ్వో పేరిట నకిలీ కాంట్రాక్టు ఉద్యోగి బాగోతం శుక్రవారం వెలుగు లోకి వచ్చింది. కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండల కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ అంటూ ఆర్ఎంపి పిఎంపీ ల నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఉదంతం కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే దేవునిపల్లి పల్లె దవఖానాలో కాంట్రాక్టు ప్రాతిపదికనక పనిచేస్తున్న బాలకృష్ణ తాను దేవునపల్లి మెడికల్ ఆఫీసర్ అని చెప్పుకుంటూ ఆర్ఎంపి పి.ఎం.పి ల వద్ద వసూళ్ళు చేసేవాడు ఈ క్రమంలో శుక్రవారం లింగంపేట మండల కేంద్రంలో ఓ ఆర్ ఎం పి వద్ద కు వచ్చి 15వేల రూపాయలు వసూలు చేశాడు. అక్కడి నుంచి మరో ఆర్ఎంపి దగ్గరికి వెళ్లి 20 వేలు డిమాండ్ చేయగా 10,000 ఇచ్చాడు. అయితే కొద్దిసేపటికి అనుమానం వచ్చిఅతనిని నిలదీయడంతో పొంతనలేని సమాధానం ఇవ్వడంతో అనుమానం వచ్చి అతనికి దేశ శుద్ధి చేసి పోలీస్ స్టేషన్లో అప్పగించారు. ఈ విషయమై మండల మెడికల్ వైద్యధికారి హిమబిందును వివరణ కోరగా మెడికల్ ఆఫీసర్ అని చెప్పి డిఎంహెచ్ఓ పేరిట వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆమె దృష్టికి వచ్చిందని తెలిపారు. దీంతో అతన్ని పోలీసులకు అప్పగించారు. ఈ విషయమై జిల్లా వైద్య శాఖ అధికారి చంద్రశేఖర రావుకు ఫిర్యాదు చేసినట్లు ఆమె తెలిపారు.



# కబడ్డీ పోటీలు నిర్వహించినందుకు మాజీ మున్సిపల్ చైర్మన్ కు చరవాణిలో అభినందించిన ఎమ్మెల్యే మదన్ మోహన్.

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పక్కన సత్యం టౌన్షిప్ లో సంక్రాంతి పండగ సందర్భంగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ ఆధ్వర్యంలో గత రెండు రోజుల నుండి నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలు శు క్రవారం ముగిసాయి . ఈ పోటీలలో మొదటి విజేతగా హాజీపూర్ తండా కబడ్డీ జట్టు విజేతగా నిలిచి రూ 51 వేలు, రెండో విజేతగా ఎల్లారెడ్డి టీం ఏ రూ 21 వేలు, మూడో విజేతగా భిక్కనూర్ మాచాపూర్ జట్టులకు 11 వేలు నగదు బహుమతి గెలుచుకున్నారు ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఆర్డీవో మన్నె ప్రభాకర్ సీఐ రవీందర్ నాయక్, ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు సిద్దు, మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత రెడ్డి, నాయకులు సొసైటీ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, సామెల్, జక్కుల సంతోష్, వ్యాయామ ఉపాధ్యాయులు అతిక్ ఉల్లా, తదితరులు క్రీడలను వీక్షించి అభినందించారు.

# నేడు విద్యుత్ సరపరలో అంతరాయం..

**సూర్య- నవీపేట్:**

నేడు మండలంలో గల రాంపూర్ నిజాంపూర్ సబ్ స్టేషన్ లలో మరమ్మత్తుల కారణంగా మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు 33/11 కెవి విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని. ఇట్టి విషయాన్ని గమనించి విద్యుత్ వినియోగదారులు సహకరించవలసిందిగా ఏడిఈ ప్రశాంత్ రెడ్డి కోరారు.

# కేంద్రం రాజ్యాంగ సవరణ చేయాలి ముఖ్యఅతిథిగా జాతీయ బిసి సంక్షేమ నాయకుడు ఆర్ కృష్ణయ్య

**సూర్య ఎల్లారెడ్డి**



బీసీ ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్ల కోసం రాజ్యాంగ సవరణ చేయాలని రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. పదోన్నతుల్లో రిజర్వేషన్లను పొందుతున్న ఏ వర్గానికి విధించని క్రీమి లేయర్ను బీసీలకే విధించడం ఏమిటని.. దీన్ని తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. శుక్రవారం కాచిగూడ అభినందన గ్రాండ్ హెూటల్ లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, బీసీ లెక్చరర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాముని సుదర్శన్, సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన రాష్ట్ర సదస్సులో ఆర్. కృష్ణయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్ కృష్ణయ్య మాట్లాడుతూ. రాజ్యాంగాన్ని సవరించి బీసీలకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బలమైన బీసీ ఉద్యమం చేపడితే కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి పలు పథకాలను ప్రవేశపెడుతుందని సూచించారు. రిజర్వేషన్లు పెట్టింది పేదరిక నిర్మూలన కోసం కాదని సామాజిక అభివృద్ధి కోసమేనని ఆయన స్పష్టం చేశారు. పార్లమెంట్లో బీసీ బిల్లు పెట్టి చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బీసీ సంఘాల నేతలు, బీసీ లెక్చరర్స్ అసోసియేషన్ నేతలు , చేనేత పద్మ సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు కొండ రామ్మోహన్ జూనియర్ లెక్చరర్ రాష్ట్ర అధ్యక్షుడు కాముని సుదర్శన్ నేత , జాతీయ బిసి సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు చింతల శంకర్ నేత, కామారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు మంజుల, యువజన సంఘ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్ సోషల్ మీడియా ఇంచార్జ్ రాజేందర్ కామారెడ్డి పట్టణ ఉపాధ్యక్షులు రాజేందర్, మహేందర్లు తదితరులు పాల్గొన్నారు

# నకిలీ వైద్యాధికారిగా అవతారమెత్తిన వ్యక్తికి దేహశుద్ధి

**సూర్యలింగంపేట్**



నకిలీ వైద్యాధికారిగా అవతారమెత్తి పిఎంపి, ఆర్ఎంపీల వద్ద నుండి డబ్బులు వసూలు చేసిన ఘటన శుక్రవారం లింగంపేటలో వెలుగు చూసింది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి గ్రామానికి చెందిన ఇద్దరు ప్రైవేట్ డాక్టర్ల పై డిఎంహెచ్వో కార్యాలయానికి ఫిర్యాదు అందిందని మీరు డబ్బులు ఇవ్వకపోతే మీ హాస్పటలను సీజ్ చేస్తారని డూప్లికేట్ ఐడి కార్డు చూపించిన నకిలీ వైద్యాధికారి ఆర్ఎంపి,పిఎంపి వైద్యులను భయపెట్టడంతో ఒక ఆస్పత్రి నుండి 15 వేలు, ఇంకో ఆస్పత్రి నుండి 10 వేలు ఇచ్చారు.అతని వ్యవహారంపై అనుమానం రావడంతో స్థానికులు పట్టుకొని అతనికి దేహశుద్ధి చేసి స్థానిక పోలీస్ స్టేషన్లో అప్పగించారని సమాచారం నకిలీ వైద్యాధికారిగా అవతారమెత్తిన వ్యక్తి బాలకృష్ణగా గుర్తించినట్లు వారు తెలిపారు.

# డ్రంకన్ డ్రైవ్లో పట్టుబడిన 5 గురు వ్యక్తులకు జైలు శిక్షా 19 మందికి జరిమానా

**సూర్య ఇందూరు :**

మద్యం తాగి వాహనాలు నడిపినటువంటి 24 మందికి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పి.ప్రసాద్ కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్ జాన్ ముందర హాజరుపరచగా 19 మందికి రూపాయలు జరిమా 43500 /- జరిమానా విధించి, 1. గేనే సునీల్ తండ్రి శ్రావణ్ నివాసము గాజులపేట్ అను వ్యక్తికి ఒకరోజు జైలు శిక్ష 2. కాదా సి వినోద్ తండ్రి మల్లయ్య నివాసము ఎల్లమ్మ గుట్ట 3. బి ప్రవీణ్ తండ్రి కాంతయ్య నివాసము దుబ్బ 4. రామ్ రెడ్డి తండ్రి రాజయ్య నివాసం గంగస్థాన్ 5) గోలి కార్ దినేష్ తండ్రి హరిలాల్ నివాసము నాగారం అను వ్యక్తులకు రెండు రోజుల జైలు శిక్ష విధించడం జరిగిందన్నారు.